

# ఆఫీసరుగారి అమ్మాయి పెళ్లి

ముదౌభట్ల నరసింగరావు

పెద్ద వాళ్ళు పిలుచుకునేందుకు వీలుగానూ కుర్రతరం వాళ్ళకి బాగుండేలాగానూ ఆలోచించి పెట్టిన పేరుగల సితా కళ్యాణి అనే అమ్మాయికీ, ఇంట్లో శశీ అనీ కాలేజీలో స్నేహితురాళ్ళచేత రేఖా అనీ పిలవబడే శశిరేఖ అనే అమ్మాయికీ మధ్య దాదాపు పదేళ్ళ కాలంలో నడిచిన ఉత్తరాలని విరగ్గొట్టి తేల్చిన అవక్షేపం ఈ కథ.

ఇద్దరూ నెలల తేడాలో సమవయస్కురాళ్ళు. ఇద్దరిదీ అసలు రాజమండ్రీ. శశిరేఖ తండ్రి అక్కడే స్థిరంగా నివాసం ఉండే హోమియో వైద్యుడు. కళ్యాణి తండ్రి ఉన్నవూళ్ళో వుండకుండా బదిలీలమీద తిరిగే ప్రభుత్వోద్యోగి.

ఆఫీసరుగారికి సీత ఒక్కర్తే కూతురు. డాక్టరు గారికి ఇద్దరు మొగపిల్లల తర్వాత పుట్టినది శశి. ఆమే కడసారి పిల్ల.

మొదటి ఉత్తరాలు విశాఖపట్నంనించి రాసింది కళ్యాణి.

ప్రియాతిప్రియమైన శశీ, ఇవాళ నా పుట్టిన రోజు. ఇవాళే పన్నెండో ఏడు వొచ్చింది. నీకింకా రాదులేవే. నాకు తెలుసు. ఇంకా మూడు నెలలు పోవాలి, నీ పుట్టిన రోజు రావడానికి నా కిందటి పుట్టిన రోజు ఎంతో సరదాగా గడిపేంకదూ ఇద్దరం? నువ్వూ, నేనూ కలిసి ఆ రోజు సినిమాకి కూడా వెళ్ళేం.

ఇక్కడికొచ్చి నాలుగు నెలలయింది. నాకీ ఊరు మాత్రం ఏమీ బాగులేదు. నాకు మన రాజమండ్రీయే బాగుంటుంది.

గోదావరీ అదీ ఉందీ. మెయిన్ రోడ్డు ఎంతో విశాలంగా వుంటుంది. ఊరు మధ్యలో గోదావరి స్టేషను. ఇలా ఎక్కడో పై దేశాలలో ఉంటుందని నాన్నగారు చెబుతూ ఉంటారు. నాన్నగారికి రాజమండ్రీ అంటే ఎంత అభిమానమో చెప్పలేం. ఆయన పుట్టినది కూడా అక్కడేగా.

పోనీ మన ఊళ్ళో గోదావరి వుంటే ఇక్కడ సముద్రం ఉందనుకో. కాని సముద్రం అంటే నాకంత ఇష్టం లేదు. గోదావరికైతే అవతలి ఒడ్డు కనబడుతూ వుంటుంది. అవతలి ఒడ్డునున్న కొవ్వూరు చూస్తుంటే ఎంత బాగుంటుంది. ఎంత మేర నీళ్ళున్నా ఫరవాలేదుగాని ఆ పక్క మళ్ళీ వూళ్ళూ, ప్రజలూ కనబడాలి. విశాఖపట్నానికి తిన్నగా ఏమీ లేవా ఊళ్ళు అని నాన్నగారిని అడిగేను. బర్మా ఉందిగా అన్నారు. దేశపటం చూపించేరు. కాని మనకి కనబడకపోతే అంత ఇదిగా ఉండదు సుమా. (ఇది అంటే ఇక్కడ సంతృప్తి. ఈ ఇదికి చాలా అర్థాలున్నాయిట అమ్మ చెప్పింది. అమ్మకీ తెలియదుట ఎక్కడో చదివేనంది).

సరస్వతీహాలు డాబా గార్డెన్సు వాళ్ళ వాళ్ళకోసం కట్టించుకున్నట్టు ఉంటుందనీ, పూర్ణాహాలు అస లెక్కడుందో లోపలికి ఎలా వెళ్ళాలో తెలియదనీ రాసింది.

కొన్ని వుత్తరాలలో చూసిన సినీమాల కథలు వుండేవి.

బొమ్మల కొలువు వర్ణన ఉన్న ఉత్తరం ఆమేడు దసరాలో రాసింది. ఆ ఏడు బొమ్మల కొలువు పెట్టడానికి ఉత్సాహం లేకపోయినా అమ్మ బలవంతంమీద పెట్టానంది. తర్వాత ఉత్తరాలలో బొమ్మల కొలువు మానేశానంది.

పెద్దాసుపత్రి ఏకంగా ఒక పేట అంత వుందంది. ఆసుపత్రిలో ఒక రోడ్డు మీద నించి లోపలికి వెళ్ళి, ఎక్కడికో మేడ మీదకి వెళ్ళినట్టు మెట్లన్నీ ఎక్కి ముందుకి వెళ్తే అవతలివైపు మళ్ళీ ఆసుపత్రిలోని మరో రోడ్డు మీదికే వొస్తాం. నాకు సరదా వేసి మళ్ళీ అటునించి ఇటొచ్చేను. రోడ్డు మీదనించి లోపలికొస్తే కొంతదూరం వొచ్చేక మధ్యలో నేల మాళిగలోకి వెళ్ళినట్టు మెట్లుదిగి ముందుకి వెళ్తే హాయిగా రోడ్డు మీదకే వొస్తాం. నాకెంతకీ అర్థం

ఎవరికైనా, 'ఏ వూరు చూసినా మా వూరు కాదు' అని ఎందుకనిపిస్తుంది?

కాలేదు. కట్టిన స్థలం అలాటిదన్నారు నాన్నగారు. ఎత్తుపల్లం. అవతల ఉన్న రోడ్డు చూడు. అలాటిదే ఈ స్థలం కూడా అన్నారు నాన్నారు.

నాకా రోడ్లు ఏమీ బాగులేదు. ఇదేం రోడ్డమ్మా కొండమీదకి వెళ్ళినట్టు? ఎక్కడాలేదు ఇలాటిది.

దీపావళి వొచ్చింది. దీపావళి సామానులు కాలుస్తూ వుంటే నువ్వే జ్ఞాపకం వొస్తావు శశీ. రాజమండ్రిలో దీపావళి ఎంత బాగా జరిగింది. నా దగ్గిర లేనివి కొన్ని నువ్వు నాకిచ్చేవు. నేనూ అలాగే చేసేను. ఇద్దరికీ బోలెడు వొచ్చినట్టయింది. అవేవో కథల్లోలాగ చేసేం అని ఎంత సంబరపడిపోయేమో. ఇక్కడ ఎవరూ నాకివ్వరు. ఎవరికీ ఇవ్వాలని నా కనిపించదు.

విజయవాడనించి రాసిన ఉత్తరాలలో వూరికి మధ్యగా కొండ వుండడం బాగు లేదంది. మళ్ళీ దానిమీద దుర్గగుడివుంది గనక బాగున్నట్టే వుందంది. ఆ మెట్లూ, లైట్లూ. గుడీ చూస్తూంటే చాలా సరదాగా వుంటుంది. అమ్మా నేనూ ఎక్కి వెళ్ళేం. వీళ్ళ నాన్నగారికి మా రాజమండ్రీ బదిలీ చేయించు తల్లీ అని అమ్మ దండం పెట్టింది. నేనూ దండం పెట్టేను.

కృష్ణా బారేజి నాకు మామూలు వంతెన లాగే కనబడింది.

అప్పటికి ఆ అమ్మాయికి పద్నాలుగేళ్ళు.

హైదరాబాదులో కొన్నాళ్ళూ, బందరులో కొన్నాళ్ళూ కూడా వాళ్ళున్నట్టు తర్వాత ఉత్తరాలవల్ల తెలుస్తుంది.

మనసు బాగులేని సీతాకళ్యాణికి చార్ మీనార్ మసీదుకన్నా గొప్పగా కనబడదు. సాలార్ జంగ్ మ్యూజియంలోని వస్తువుల కన్నా ఆ మ్యూజియం పెట్టిన ఇల్లు చాలా బాగుందంది. వెళ్ళేటప్పుడు మెట్లెక్కి వెళతామా వొచ్చేటప్పుడు ఒక్కమెట్టు దిగక్కర్లేకుండా మరోవైపు చక్కగా రోడ్డు మీదకి వొచ్చేస్తాం. మధ్యలో ఎక్కడో హాలులో దిగుతాంకదా, మరిచిపోయేవా? అన్నారు నాన్నగారు. నావింత చూసి ఆయనకి ఒకటే నవ్వు.

విశాఖపట్నం అనుపత్రిలో లాగే అనుకో అంటూ తేడాఏమిటో వివరించింది.


మ్యూజియంలో ఫలహారశాల బాత్ రూంలు ఇవన్నీ ఉండడం చూస్తే వింతగా వుంది నాకు. ఇంట్లోనే అవి ఉన్నట్టు అనిపించింది. అవి అక్కడ వున్నట్టు మాకు ముందు తెలియదు.

నువ్వు రావే శశీ, నువ్వొస్తే ఈ హైదరాబాదు అంతా ఇద్దరం కలిసి చూడొచ్చును.

## గాథావళి:

# రెండు సీట్లు

ఫొటోగ్రఫీకి పితామహుడనదగ్గ ప్రముఖ పారిశ్రామికవేత్త కోడక్ కంపెనీ అధినేత అయిన ఈస్ట్‌మన్‌కు అతి సుందరమైన, అత్యంత ఆధునికమైన, అతి పెద్దదైన ఒక సినిమా హాలును నిర్మించాలన్న కోరిక కలిగింది. తాను పుట్టి పెరిగిన రోసెనిస్టర్ అనే ఊళ్ళో. ఆ ఊరి ప్రజలకు కానుకగా ఆ సినిమా హాలును కట్టించడానికి ఆయన నిర్ణయించుకున్నాడు. ఒక ప్రముఖ వాస్తు శిల్పిని పిలిపించి ఆరు వేలమంది ప్రేక్షకులు హాయిగా కూర్చుని ఆనందించే ఒక సినిమా హాలుకు రూపకల్పన చెయ్యమని ఈస్ట్‌మన్ కోరాడు. ఆ వాస్తు శిల్పి ఎంతో శ్రమపడి, తన మేధస్సునంతా మధనం చేసి ఈస్ట్‌మన్ ప్రశంసలు చూరగొనాలన్న తాపత్రయంతో థియేటర్ నమూనాను రూపొందించి ఈస్ట్‌మన్‌కు చూపించాడు. ఈస్ట్‌మన్ కొద్ది సేపు ఆ నమూనాను చూశాడు.




"చాలా బావుంది. అయితే, దీంట్లో మరొక రెండు సీట్లు అదనంగా ఉండేలా చూడండి" అన్నాడు. "చూసే వాళ్ళ కళ్ళకి అందంగా వుండే లాగున హాలులోని అన్ని సీట్లనూ ఏర్పాటు చేశాను. ఇప్పుడు మరొక రెండు సీట్లను అదనంగా ఏర్పాటు చేస్తే ఆ అందానికి విఘాతం వస్తుంది!" అన్నాడు వాస్తు శిల్పి. అయినా ఈస్ట్‌మన్ తన పట్టు విడువలేదు.

"ఆ రెండు సీట్లు ముందువరుసలో ఉండేలా చూడండి" అన్నాడు. తర్వాత శిల్పికీ, ఈస్ట్‌మన్‌కు ఆ రెండు సీట్ల గురించి వాదోపవాదాలు జరిగాయి. చివరికి శిల్పి అన్నాడు.

"ఆరు వేల సీట్లలో, రెండు సీట్లు తగ్గినా, రెండు సీట్లు పెరిగినా వచ్చే ప్రయోజనం ఏముంటుంది?" ఈస్ట్‌మన్ చిరునవ్వు నవ్వాడు. "ఒక్కొక్క సీటు వల్ల ముప్పై సెంట్ల ఆదాయం వస్తుంది. రెండు సీట్ల వల్ల అరవై సెంట్లు వస్తుంది. వారానికి ఖర్చులు పోను ఈ రెండు సీట్ల వల్ల మూడు డాలర్ల అరవై సెంట్లు వస్తుంది. సంవత్సరానికి నూటనలభై ఏడు డాలర్ల ఇరవై సెంట్లు ఆదాయం వస్తుంది. మూడువేల నూటఇరవై డాలర్లను మీరు ఎవరికైనా అప్పిస్తే ఆ మొత్తం మీద మీకు వచ్చే వడ్డీతో సమానం—ఈ నూట ఎనభై ఏడు డాలర్ల ఇరవై సెంట్లు!" అన్నాడు ఈస్ట్‌మన్. వాస్తు శిల్పి ఆశ్చర్యంగా వింటున్నాడు. "ఎక్కువ సంవత్సరాలకు ఎంతెంత వడ్డీ వస్తుందో కూడా చెప్పమంటారా?" అన్నాడు ఈస్ట్‌మన్.

వాస్తు శిల్పి "ఇక మీరు చెప్పొద్దు. నాకు బోధపడింది" అన్నాడు.

సేకరణ: కొడిమెల శ్రీరామమూర్తి

నా కొక్కర్తికీ అంత తిరగాలనిపించదం లేదు. ఎక్కడో తురకల దేశంలో ఉన్నట్టు ఉంటుంది ఇక్కడ.

బందరులో తండ్రి రెండేళ్ళే ఉద్యోగం చేసినా తను నాలుగేళ్ళు ఉంది సీతాకళ్యాణి. హెచ్. ఎస్. సి. పూర్తిచేసి హైదరాబాదులో కాలేజీలో చేరుదామనుకుంటోంది ఇంకొకతను. అంతలో ఆయనకి బదిలీ అవుతుందేమో అనుకున్నారు. ఆగస్టులో అయింది బదిలీ. వెంటనే మకాం

మార్చేరు. కష్టంమీద జాతీయ కళాశాలలో ప్రవేశం దొరికింది ఆమెకి. హిందూకాలేజీ బాగుంటుంది. ఇది ఊరికి ఒక కొసనివుంది ఆఫీసుకి దగ్గరగదా అని ఈదేపల్లిలో ఇల్లు కుదిర్చేరు నాన్నగారు. రోజూ రిక్షామీద వెళ్ళాలి కాలేజీకి. హైదరాబాదులోలా రెండు బస్సులుమారి వెళ్ళవలసిన బాధ మాత్రం ఇక్కడ తప్పింది.

ఇంటర్ అయిన కొన్నాళ్ళకే మళ్ళీ ట్రాన్స్ఫరు నాన్నగారికి. ఈ సారి ఏదో అధ్వాన్నపు అడివిలాటి కోలనీకిట. కుటుంబాన్ని బందరులో వొదిలేసి వెళ్ళేరు నాన్నగారు.

రాజమండ్రిలో ఉండగా కూడా అలాగే జరిగిందిగా కొంతకాలం.

బి. ఏ. పూర్తిచేసి సీతాకళ్యాణి ఆ కోలనీకి వొస్తుంది.

ఆ కోలనీలో పూళ్ళోలేని చెట్టు లేదుట. నేనూ నీలా సైన్సు గ్రూపు తీసుకుని బోటనీయేనా చదివేను కాదే శశీ అంది కళ్యాణి. మనిద్దరం ఒక చోటే వుండి కలిసి చదువుకుంటే ఒక్క గ్రూపే తీసుకునే వాళ్ళంకదూ అని వాపోయింది.

ఇళ్ళలో కూడా అశోక, పరుగుడు, యూకలిప్టస్. బూరుగు, పున్నాగ. పత్తి మొదలయిన చెట్లూ, వాటితోబాటు మనం ఎరిగిన ఎర్రగన్నేరు, వేపలాటి చెట్లూ పెంచుతారుట. అశోక, పత్తి తప్ప మిగతావన్నీ మా క్వార్టరులోనూ వున్నాయంది. నాకా చెట్లకిందకి వెళ్తే దిగులుగా ఉంటుందంది.

అసలే చిన్నప్పటి నించీ ఒంటరిదాన్నేమో ఇన్ని చెట్లున్న ఇంట్లో వుంటే ఎక్కడో అడివిలో పారేసినట్టు ఉంటుంది.

పొద్దున్నే డ్రైవరొచ్చినపుడు అతనికి తాళాలు ఇస్తూ ఒకటి రెండు మాటలు మాట్లాడతాను. అతను కొత్తపేటవాడుట. రాజమండ్రివారుగదా అని నాన్నగారి దగ్గర వేయించుకున్నాడట, చూశావా? చిన్నప్పుడు కొత్తపేట అంటే రాజమండ్రిలోదే అనుకునే వాళ్ళం. ఆదొక వూరని చెప్పింది మరొకపిల్ల. మనకెంత నవ్వొచ్చిందో అప్పుడు!

జీపు బుర్రుమంటూ వెళ్ళిపోతే ఇంక బిక్కు బిక్కుమంటూ వుంటుంది. నౌకరున్నాడు. అతని పేరు మాలకొండయ్య. అదీ ఒక గ్రామదేవత పేరేనుట. అతని మాట నాకు సరిగా తెలియదు. ఇక్కడి మాట అదొక ఘోష. పైగా నౌకరుతో మాటలేమిటే, చిన్నతనం కాకపోతే అంటుంది అమ్మ.

మేం ఉన్న వీధికి కూరలు తెచ్చేది ఒక్కడే మనిషి. సైకిలుమీద అన్నిరకాల కూరలూ తలోకొన్నీ తెస్తాడు. నాలుగు కూరలపేర్లు ముందు కేకవేసి కొంతదూరం పోనిచ్చి మరో నాలుగు కూరలపేర్లు కేక పెడతాడు అదో పాటలాగ. సొరకాయలూ, వంకాయలూ, బీరకాయలూ, అరిటికాయలూ....ఆలుగడ్డా, చేమగడ్డా, ఉల్లిగడ్డా, టమాటా అంటూ. గడ్డలేమిటో? మన వేపు వేడిచేసి వేసిన కురుపుల్ని గడ్డ అంటాం. ఈ దుంపల్ని వాటిని గడ్డలంటూ వుంటే వాటిని తినబుద్ధికూడాకాదు. హైదరాబాదులో కూరగాయలూ అని ఒకటే కేక పెడతారు. మొదట్లో ఊరగాయ లనుకునే దాన్ని. అనీ అమ్ముతారుగా వాటినేమో ఊరగాయ పచ్చళ్ళంటారు. ఆవకాయ పచ్చడి, నిమ్మకాయ పచ్చడి అంటూంటే ఆవ రాసుకున్నట్టు వుంటుంది వీళ్ళ తెలుగు మాట వింటుంటే!

పత్రికలు పుస్తకాలు దొరికినవి దొరుకుతాయి. చదివినవి చదువుతాను, లేనివిలేవు.



మన రాజమండ్రి మీద రాసిన పుస్తకం చదివేవా నువ్వు? 'వెలుగు- వెన్నెల- గోదారీ' అని? శాసనాల లిపి చదివినట్టు(?) ఆ పుస్తకాన్ని కష్టపడి చదివేను. ఆడపిల్లలు చూడని రాజమండ్రి అందులో కనబడుతుంది.

ఎక్కడికి వెళ్ళినా బీదరికంతో కూడిన మనదేశంలో ఎక్కడికీ వెళ్ళకుండా హాయిగా ఉన్నవూళ్ళో వుండే నీలాంటివాళ్ళే అదృష్టవంతురాళ్ళు శశీ,

....ఎప్పుడోగాని ఎవరింటికీ వెళ్ళను.

....కొత్త వూళ్ళలో స్నేహాలు స్నేహాలులా వుండవు. ఏదో తప్పక కలుసుకుని మాట్లాడుకుంటున్నట్టు వుంటుంది. రైళ్ళలోనూ బస్సులలోనూ ఎవరెవరితోనో పెద్ద వాళ్ళు మాట్లాడుతూంటారు, చూడు. అలావుంటాయి మాటలు కొత్త వూళ్ళలో ఎవరితో మాట్లాడినా....

అందుకే ఏం చదువుతున్నా, ఏం చేస్తున్నా మనస్సంతా నీ మీదా,రాజమండ్రీ మీదా.

మా ఇంటికి రావే నా బంగారు తల్లీ అని ఎన్నిసార్లు పిలిచినా రావుకదా. ఎదురుకెదురు శాస్త్రి నన్ను రమ్మంటావు. నాకు మొహమాటం. ఆ మాటంటె నాకు మాత్రం మొహమాటం కాదేమిటమ్మా అంటావు. ఇలా ఉన్నాయి మన బతుకులు.

నాకు ఇరయ్యొకటి నిండేయి. నీకూ నిండుతాయి. ఎప్పుడో పెళ్ళిళ్ళవుతాయి. నీ మాట చెప్పలేనుగాని నన్ను మా నాన్నగారిలా ఒకచోట స్థిరంలేని ఉద్యోగం చేసే ఏ ఇంజనీరుగారో మరొకరో వరించేరా, నా బాధ ఆ పరమాత్ముడికే తెలియాలి.

శశిరేఖ రాజమండ్రి కబుర్లు ఏం వున్నా రాసేది. ఒకసారి పూర్వ విద్యార్థి.సంఘ వార్షికోత్సవానికి నీ పేరు చెప్పికూడా చందా ఇచ్చేసింది. అయితే తనయినా వెళ్ళలేదు. తర్వాత ఒసేయి వాళ్ళకి జాలి వేసింది కాబోలు మనని చందా అడగడం మానేశారు.

కొత్త వంతెన నిర్మాణం గురించి ఓపిక పట్టి చక్కగా వ్యాసం రాసినట్టు అన్ని సంగతులూ రాసింది.

ఒకసారి ఎందుకో రాజమండ్రీ అంటే ఇష్టపడని వాళ్ళుకూడా ఉన్నారంటూ రాసింది శశిరేఖ (వాళ్ళు పైవూరువాళ్ళే అనుకో).

మొన్న ఒక అమ్మాయి ఇంటికివెళ్ళేను. వాళ్ళ పెరటి గోడకి పైగా బస్సు మనుష్యులూ వెళుతూంటే చూపించింది ఆ అమ్మాయి. "ఈ ఇళ్ళు ఇంత పల్లంలో రోడ్డుకి దిగువ ఎందుకు కట్టేరు చెప్మా? ఈ ఇళ్ళలో ఎలాగ ఉండడం? ఇందుకే


## గొప్ప అవకాశం

మొత్తం 62 గల నమూనా

| | | | |
|---|---|---|---|
| 14 | 19 | 12 | 17 |
| 23 | 8 | 21 | 10 |
| 16 | 15 | 18 | 13 |
| 9 | 20 | 11 | 22 |

(ట్రాన్సిస్టర్ల ప్రచారం కొరకు మరియు అమ్మకమునకు చేయు పథకం)

మొదటి బహుమతి : మొత్తం సొల్యూషన్ సరియైనది అయినచో ఒక వెయ్యి నగదు. రెండవ బహుమతి : పై మూడు అడ్డ వరుసలలో సరియైనది అయినచో అయిదు వందలు నగదు. మూడవ బహుమతి; (200)లేక అందరు ఎంట్రీదారులకు ఎక్కడైన ఏ అంకైన సరియైనది అయినచో సోని 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టరు ధర : 270/-లో సగం ధర. నిబంధనలు: దిగువ నీయబడినవి జాగ్రత్తగా చూడండి. 1. ఖాళీ కాగితముపై 9 నుండి 24 వరకుగల అంకెలను ఉపయోగించి ఎటు కూడినా మొత్తం 66 వచ్చునట్లు వేయాలి. 2. సీల్డు సొల్యూషన్ మా కార్యాలయమునందుంచబడినది. అది ఎమ్. డి. చే స్వయంగా తెరువబడును. 3. ఈ పోటీకి ఎంట్రీ ఫీజు లేనందువల్ల మొదటి మరియు రెండవ బహుమతులు ఈ సీల్డు సొల్యూషన్ తో సరిపోయినప్పుడు మాత్రమే ఇవ్వబడును. అట్లు లేని యెడల మొదటి. రెండవ బహుమతులుండవు. 4. మూడవ బహుమతి గెలుపొందిన వారు పోస్టేజి ఖర్చులు మొదలయినవి చెల్లించాలి. 5. మూడవ బహుమతి గెలుపొందినవారికి నగదు బహుమతులుండవు. 6. ఫలితము మరియు స్టేషనరీ కొరకు 45 పైసల స్టాంపులు పంపండి. 7. ఒక ఎంట్రీదారుడు ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. 8. వాదాదేవీలు అలీఘర్ సివిల్ కోర్టునందు మాత్రమే.

ముగింపు తేదీ : 24-6-77 ఫలితం : 26-6-77

MAYUR TRADERS (AJW-66) Jaiganj, ALIGARH-30.

అందరినీ అలరించే సినీ వారపత్రిక

"జ్యోతిచిత్ర" చదవండి!




## చంటిబిడ్డలకు పనికివచ్చే కొత్తరకం ఆక్సిజెన్ తొడుగు

చంటి బిడ్డలకు ఆక్సిజెన్ల తొడుగులు అమర్చవలసివచ్చినప్పుడు జిగురు (ఎధేసివ్) టేపులు వాడుతుంటారు. ఈ టేపులను తీసివేసేటప్పుడు పిల్లలకు నొప్పి కలగటం సహజం. ఒకొక్కప్పుడు, పిల్లల సున్నిత చర్మానికి హాని కలుగుతుంది కూడా.

ఇందుకోసం సింతరాబిల్ (వాషింగ్టన్ రాష్ట్రం)లోని ఒలింపిక్ మెడికల్ కార్పొరేషన్ అనే ఒక అమెరికన్ సంస్థ ఒక కొత్తరకం హార్నెస్ని తయారు చేసింది. ఇది ఆక్సిజెన్ తొడుగును బిడ్డ ముఖంపై సురక్షితంగా అణచి ఉంచుతుంది. దీనికి జిగురు టేపులు అంటించవలసిన అవసరంలేదు.

దీన్ని "ఎరాస్క్-రైట్" అంటారు. ఇది పరిశుభ్రమైనది. ఒకసారే దీన్ని వాడవలసివుంటుంది. ఒక్క నిముషంలో దీన్ని అమర్చవచ్చు. బిడ్డ కన్నులు చర్మాన్ని తాకే చోట్ల మెత్తలు ఏర్పాటు చేశారు. మెత్తని గుడ్డ టేపులను బిడ్డ తల చుట్టూ అమర్చుతారు. ప్రాణవాయువు లీకు కాని విధంగా ఇది ముఖంపై చక్కగా అమరి ఉంటుంది.

మీ రాజమండ్రీ నించి ఎప్పుడు వెళ్ళిపోతామా అన్నట్టుంటుంది మాకు. అని చెప్పుతుంది. అప్పుడు నువ్వే జ్ఞాపకం వొచ్చేవు. వాళ్ళది అనకాపల్లిట.

ఆఖరికి ఒక ఉత్తరంలో "ఒక గొప్ప విశేషం ఉందే అమ్మాయి!!!" అని కేక వేసి చెబుతున్నట్టు రాసింది. కవరులో శశిరేఖ పెద్దన్నయ్య ఫొటో ఒకటి వుంది. ఎప్పుడో చిన్నప్పుడు చూసింది అతన్ని కళ్యాణి. గుర్తుపట్టడం కష్టమే. చాలా బాగున్నాడు.

ఇహ విశేషం ఏమిటంటే అతను ఆమె ఉత్తరాలని చూసేడు. ఆసక్తిపడి అడిగితే తనే చూపించింది.

పెద్దన్నయ్యకి నువ్వు జ్ఞాపకం ఉన్నావు పరికిణీ జాకెట్టు పిల్లగానే అనుకో. అయితేనేం? నీ మీద వాడికి ఎంతో ప్రేమ. నీ ఉత్తరాలు చూసి అన్నయ్య కరిగిపోయేడు. తల్లీ తండ్రీ ఉన్నా ఎంత ఒంటరిదానిలా బాధపడుతూంటుంది. మీ కళ్యాణి! అన్నాడు.

తనకొక ఆలోచన వొచ్చిందిట. తనింక ఉద్యోగం చెయ్యడు. రాజమండ్రీలోనే స్థిరంగా ఉండిపోతాడు. వ్యాపారం చేస్తాడు. పుస్తకాల షాపు. సాహిత్యం, సంగీతం- ఐ మీన్ తదితర పుస్తకాలూ— అన్నీ వుంటాయి.

"నీ కభ్యంతరం లేకపోతే (అది వాడి మాట, అభ్యంతరం ఉన్నాసరే అన్నది నా మాట) వాడు నిన్ను చేసుకుంటాడుట. రాజమండ్రిలో హాయిగా స్థిరపడేదాకా నువ్వు మనిషివి కావేమో అన్నాడు అన్నయ్య. నాకూ అలాగే అనిపిస్తోంది.

వ్యాపారస్థుడని సంశయిస్తావేమో. వాడు అసలు ఎమ్మే. స్థానికంగా ఉండడం అనే అపూర్వమైన ఏకైక ఉద్దేశంతో వ్యాపారంలోకి దిగుతున్నాడు కాబట్టి ఇతర వ్యాపారుల లక్షణాలేమీ వాడికి ఉండవు. తగినంత తీరుబాటు ఉంచుకుంటాడు. చదువుతాడు. వాడు చదవని పుస్తకం షాపులో ఉండకూడదు. ఎండ్ వైస్‌వెర్సా షాపులో ఉన్న పుస్తకం వాడు చదవకుండా ఉండకూడదు. ఆ తర్వాత దేవిగారితో కలిసి తిరుగుతాడు. ఆడపిల్లలు చూడని రాజమండ్రీ కూడా చూపించగలడు కావలస్తే.. అన్నీ ఉంటాయి.

సమాధానంగా కళ్యాణి తను బాధపడుతున్నప్పుడు రాసిన సంగతులేవీ నిజం కావంది.

ఆయా వూళ్ళన్నీ మంచివే.... వాళ్ళ మాట వాళ్ళది. దానికేముంది.... పెద్దవుతున్నకొద్దీ సినిమాల్లో చూడగా చూడగా సముద్రం అందం తెలిసొస్తున్నాది.... టాంక్‌బండ్ అంత కాకపోయినా కృష్ణా బారేజీ కూడా అందమైనదే. బారేజీ పరిసరాలు బాగుచేసి తగిన వాతావరణం కల్పించాలి. అంతే.

అలాగే మరికొన్ని రాసింది. మొత్తం మీద మీ అన్నయ్య నాగురించి బాధపడక్కర్లేదు. తనని పెళ్ళి చేసుకుంటానన్నందుకు మొహమాటం కనబరిచింది సీతాకళ్యాణి.

తిరుగు టపాలో అదికాదే మొద్దూ మా అన్నయ్య నిన్నూ ప్రే....మిం....చే....డు! అని ఆ ఒక్కముక్కా చెవిలో చెబుతున్నట్టు ఊహించి రాసింది శశిరేఖ.

"నువ్వు ఊఁ అనకపోతే వాడు చచ్చిపోతాడు. వాడిమీద బెంగతో నేను చచ్చిపోతాను. తర్వాత నువ్వొక్కర్తివీ ఉండి మాత్రం ఏం చేస్తావు? నువ్వూ చచ్చిపో."

మొదలయిన వాటితో సాగిన ఉత్తరానికి నవ్వుకుంది కళ్యాణి.

తల్లి దండ్రులని సంప్రదించింది.

పొంగిపోతూ జవాబిచ్చింది శశిరేఖకి.

మా నాన్నగారు మీ నాన్నగారిని కలుసుకుందుకు వస్తారు. ఈ లోపున నువ్వు ఉరెట్టుకు చావకు. ★

